మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..

**దేవరకద్ర,ఆగస్టు 22 ప్రభాతవార్త:** కోయిల్‌సాగర్,చిన్నరాజమూర్,నాగన్నపల్లె గ్రామాలకు ప్రభుత్వం బిటి రోడ్డు మంజూరు చేయడంతో ఆయా గ్రామాలప్రజలు బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌లతో పాటు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే ఆలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందన్నారు. గ్రామీణరోడ్లకు మహర్ధశ వచ్చిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు.


ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న శ్రీకాంత్‌యాదవ్

# 'ఉదండాపూర్'తో జడ్చర్లకు మహర్దశ..!

- 1.30లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది..
- ఉదండాపూర్ రిజర్వాయర్ అప్రోచ్ కెనాల్, పంప్‌హస్ సందర్శన: జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వార్ పూర్తయితే జడ్చర్ల నియోజకవర్గానికి మహర్ధశ చేకూరుతుందని, 1.36లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉదండాపూర్ రిజర్వాయర్ అప్రోచ్ కెనాల్, పంప్‌హస్‌ను ఎమ్మెల్యే ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. ప్యాకేజీ -16లో భాగంగా జరుగుతున్న సర్జిపూల్ భూమి నుంచి 92మీటర్ల లోపల పంప్‌హౌస్ అప్రోచ్ కెనాల్ పనులను స్వయంగా పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తిపై ఆరా తీశారు. అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మంచిన అతి భారీ మోటార్లను పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మంజూరు చేసినందుకు ఈసందర్భంగా సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్ లాంటి మహానగరానికి తాగునీరు అందించడానికి ప్రతిష్టాత్మకంగా పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తయి జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి ఎకరాలకు తడపడమే తన లక్ష్యంగా ముందుకుసాగుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, బీఆర్ఎస్ నాయకుడు నాగిరెడ్డి, ముడా డైరెక్టర్లు ఇంతియాజ్,శ్రీకాంత్, ఈఈలు ఉన్నారు.


ఉదండాపూర్ టన్నెల్ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**గ్రామాలలో హారతులతో స్వాగతం పలికిన ప్రజలు**

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ధన్వాడ మండలం గోటూరు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ధన్వాడ మండలంలో గోటూరు గ్రామంలోని రూ.32 లక్షలతో మన ఊరు మన బడి ప్రారంభం, 20 లక్షల రూపాయలతో పిహెచ్‌సి సెంటర్ ప్రారంభం, 9 లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటి భవనం ప్రారంభం, రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాలు, కులాలు, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారి ఆదర్శంగా నియోజకవర్గంలో అన్ని కులాలు, మతాల వారికి సామాజిక వృద్ధి కొరకు సామాజిక భవనాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# కేసుల పరిశోధన త్వరితగతిన చేపట్టాలి..

- నేర సమీక్షలో ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ క్రైం కేసుల పరిశోధనలో వేగం పెంచాలని, త్వరితగతిన చేపట్టాలని ఎస్పీ నరసింహ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్ష నిర్వహించారు. కేసులను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. నేరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ చేయాలని, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పేలుడు పదార్థాల అక్రమ నిల్వలపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వర్టికల్‌లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలకు, సిబ్బందికి ఎస్పీ రావార్డులు అందజేశారు. వారి ప్రతిభను , శ్రద్ధను అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రాములు, సురేశ్‌కుమార్, డీఎస్పీలే మహేశ్, జీవీ రమణారెడ్డి,లక్ష్మణ్, శ్రీనివాసులు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

# వనపర్తి జిల్లాలో మరో కొత్త మండలం..

- 8 గ్రామ పంచాయతీలతో కలిపి ఏదులను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తు ప్రభుత్వం నిర్ణయం
- రేవల్లి, గోపాల్‌పేట, కోడేరు మండలాల గ్రామాలు ఏదుల మండలంలో విలీనం
- సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్,ఆగస్టు 22, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో కొత్త మండలంగా గోపాల్ పేట మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఏదులను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రేవల్లి మండలం లోని చెన్నారం, చీర్కెపల్లి, గోపాల్‌పేట మండలంలోని ఏదుల, నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని సింగాయిపల్లి, తుర్కదిన్నె, మాచుపల్లి, ముత్తిరెడ్డిపల్లి , రేకులపల్లి గ్రామాలను కొత్తగా ఏర్పడనున్న ఏదుల మండలంలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కొత్త మండలాల ఎంపికలో ఏదుల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఏదులకు బదులు అప్పట్లో రేవల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. మొత్తం 8 గ్రామాలను కలుపుతూ నూతన మండలంగా ఏదుల ఎంపిక చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి గతంలో ఏదుల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పట్టుబడినప్పటికీ చివరి దశలో చేజారిపోయింది. గత కొన్ని రోజులుగా మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తిరిగి మండలాన్ని సాధించారు. నూతన మండలంగా ఏదుల గ్రామాన్ని ఎంపిక చేయడంపై మంత్రి నిరంజన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# గొప్ప పరిపాలన దక్షుడు రాజా బహదూర్..!

**ఘనంగా కొత్వాల్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు**
**మట్టి గణపతులను పూజించండి**
**భావి తరాల కోసం ప్రకృతి ఉద్యమాన్ని ప్రోత్సహించాలి**
**పాలమూరు మట్టి గణపతులు**
**స్టాల్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 22 ప్రభాతవార్త :** గొప్ప పరిపాలనాదక్షుడైన రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో పుట్టడం జిల్లా వాసులకు గర్వకారణమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కొత్వాల్ రాజ బహదూర్ వెంటరామారెడ్డి 154వ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్ బెల్టు వద్ద రాజా బహదూర్ వెంటరామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఆయన మనజిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని, రెడ్డి హాస్టల్ ద్వారా అనేక మందిని ప్రయోజకులను చేసిన ఘనత ఆయనదని, ఎంతో మంది పేదలకు ఆయన హాస్టళ్లలో ఆశ్రయం కల్పించి ప్రయోజకులను చేశారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని అనేక సామాజిక వర్గాలకు చెందిన వారు హాస్టళ్లు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. పోలీస్ అకాడమికి ఆ మహనీయుని పేరు పెట్టి గౌరవించుకుంటున్నామని, కొత్వాల్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి స్వగ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, ఆ మహానుభావుని ఇంటిని మ్యూజియంలా మారుస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టు వద్ద మహనీయుల విగ్రహాలు ఉన్న ప్రాంతాన్ని రూ. 2.50 కోట్లతో సుందరీకరిస్తామని, గ్రీన్‌బెల్టు వద్ద వేమన విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామని సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ, పాపన్న, దొడ్డి కొమరయ్య, పండగ సాయన్న లాంటి మహనీయులు మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు.


రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మట్టి గణపతుల స్టాల్‌ను సందర్శిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

కార్యక్రమంలో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, రైతుబంధు సమితి డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఇంద్రసేనారెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, రాఘవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులున్నారు.

**మట్టి గణపతులను పూజించండి..**

మానవ మనుగడ పచ్చదనంతో అల్లుకుని ఉన్నదని ఆరోగ్యంగా జీవించేందుకు ఆహ్లాదకరమైన ప్రకృతి అవసరమని అందుకోసం మొక్కలు నాటాలని కాలుష్య రహిత వేడుకల కోసం మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ప్రస్తుత తరాలతో పాటు భావితరాల కోసం ఈ ప్రకృతి ఉద్యమాన్ని దిగ్విజయంగా చేపట్టాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని శివశక్తి నగర్ శివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పాలమూరు మట్టి వినాయకులు స్టాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జలకాలుష్యం ఏర్పడుతుందని, దీంతో పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుందన్నారు. రకరకాల రసాయనాలతో కూడిన రంగులు, ఇనుము, నీటిలో కరగని పదార్థాలతో కూడిన రంగులు, ఇనుము, నీటిలో కరగని పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కలుషితం అవుతుందన్నారు. చెరువు మట్టి, బంకమట్టితో తయారు చేసిన వినాయకులతో నీరుశుద్ధి కావడంతో పాటు నీటిలోని చేపలు, ఇతర ప్రాణులకు ఎలాంటి హాని ఉండదని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడంతో పాటు మట్టి వినాయకుల వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పాలమూరు మట్టి వినాయకుల పేరిట ఏటా మట్టి గణపతులను తయారు చేస్తున్న శ్రీకాంత్ చారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. స్థానిక కౌన్సిలర్ తిరుపతమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నవకాంత్ తదితరులు ఉన్నారు.

# అమ్మ ఆశీర్వాదమే గెలుపుకు నాంది...

- అచ్చంపేట ప్రజల రుణం తీర్చుకుంటా... మరోసారి అవకాశమివ్వండి...
- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత కరుణ కటాక్షాలే నా గెలుపుకు దోహద పడుతున్నాయని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి గువ్వల బాలరాజు పేరు ప్రకటించడంతో మంగళవారం వంగూరు గేటు నుంచి మండల కేంద్రం మీదుగా అచ్చంపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు గెల్వలాంబ మాతకు గెలిపించిన మాత అనే పేరు, నమ్మకం, మహిమతో చూపిస్తుందని, కోరి వచ్చిన భక్తులకు కోర్కెలను తీర్చి అభయమిస్తుందని ఆయన అన్నారు. 2014 ఎన్నికల ముందు బీఫాంతో అమ్మవారి దేవాలయానికి చేరుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల బరిలో నిలువడంతో విజయం దక్కడం అమ్మవారి ఆశీస్సులేనని ఆయన కొనియాడారు. అనాటి నుంచి నేటి వరకు ఏ కార్యక్రమం మొదలు పెట్టిన అమ్మవారిని దర్శించుకొని కార్యక్రమాన్ని మొదలు పెడితే విజయం సాధిస్తూ వస్తున్నానన్నారు. ఈ సారి కూడా అమ్మవారిని దర్శించుకోవడం నా గెలుపుకు నాంది అని, ముచ్చటగా మూడోసారి అచ్చంపేటలో గులాభి జెండాను ఎగురవేసి రాష్ట్రంలో కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు అమ్మవారి దీవెనలు మాకు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి అభివృద్ధి కోసం రూ.5 నుంచి రూ.10లక్షల వరకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా వంగూరు మండలాన్ని మరింత అభివృద్ధి ఎర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు అక్కి లావణ్య ఎల్లగౌడ్, గణేష్‌రావు,సురేందర్‌రెడ్డి, హామీద్, మందా రాజేందర్‌రెడ్డి, హరినాథ్, ప్రవీణ్‌రెడ్డి, లాలుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, రాజారంగారావు, బాల స్వామిగౌడ్, సత్యం, పుల్లయ్యయాదవ్, దేవా, మల్లేష్, రమేష్ తదితరులు ఉన్నారు.


మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు


ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల

# అవినీతి అక్రమాలకు మద్దతు పలికేందుకు సిట్టింగులకు స్థానాలు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** అవినీతి, అక్రమార్కులకు మద్దతుగానే ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగులకు రాబోయే ఎన్నికల్లో టికెట్లను కేటాయించారని, వారు సంపాదించిన సొమ్ముతో గెలుస్తారనే ధీమాతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృ హంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి పాత్రికేయుల సమావేశంలోనే దళిత బంధు పథకంలో మా పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు మూడు లక్షల కమీషన్లు తీసుకున్నారని పేర్కొన్నారని వారిపై చర్యలు తీసుకోకపోగా రాబోయే ఎన్నికల్లో కూడా వారికి టికెట్లు కేటాయించడం ప్రజాస్వామ్యాన్ని కొని చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వేల కోట్ల అవినీతికి పాల్పడుతూ మాఫీయాను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొంగల పాలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మేల్కొని అవినీతిని తరిమికొట్టి అధికారపార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత లేదని, అంచనాలు లేకుండానే నిధులను మంజూరు చేయడం వల్ల వేల కోట్ల అవినీతి జరుగుతుందని ఆయన మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు..

- వనపర్తి నియోకవర్గంలో 3225 ఇండ్లు మంజూరు కాగా... మూడు వేల ఇడ్ల నిర్మాణం పూర్తి చేశాం
- ఆడబిడ్డలకు కేసీఆర్ మేనమామ
- పాలకుడు ఏదైతే చెప్తాడో ఆ పని చేసి నిరూపించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- ఖిల్లాఘణపురం మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 22, ప్రభాతవార్త:** పేదల ఆత్మగౌరవ ప్రతీకలు డబుల్ బెడ్ రూం ఇండ్లని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం వనపర్తి జిల్లాలోని ఘణపూర్ మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం , శంకుస్థాపన చేశారు. సోలీపూర్, రుక్కన్నపల్లి, డిటి తండా, ఆముదంబండతండా, కర్నెతండా, గట్టుకాడిపల్లి , ఆగారం, ఘణపూర్, కమలొద్దీన్‌పూర్ గ్రామ పంచాయతీలలో పర్యటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం, డబుల్ బెడ్ రూమ్ సర్టిఫికెట్‌ల ప్రధానం, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, ఆరోగ్య ఉప కేంద్రాల శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం లేదని పేద ప్రజలకు సొంతింటి కల సాకారం చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి నియోకవర్గంలో 3225 ఇండ్లు మంజూరు చేసి ఇప్పటి వరకు 3వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఘణపురం మండలంలో ఒక్క రోజే 539 ఇండ్లను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు అందరూ గృహప్రవేశాలు చేస్తున్నారని మిగిలిన వారికి మరో నాలుగు నెలల్లో మిగిలిన గృహాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి తోడు ప్రజల డిమాండ్ మేరకు రూ.3 లక్షల సాయం అందించే గృహలక్ష్మి పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో స్వంత స్థలం కలిగి ఉన్న అర్హులయిన పేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తానని, 3 లక్షల రూపాయలు ఉచితంగా ఇంటి నిర్మాణానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. జల్లాఘణపురం మండలం సోలీపూర్ , రుక్కన్నపల్లి, డీకె తండా, ఆముదంబండా తండా, ఆగారం కమలొద్దీన్‌పూర్, కర్నెతండాలో 539 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్టిఫికెట్లు పంపిణీ చేయగా లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. ఆడబిడ్డల మేనమామ కేసీఆర్ అని పెళ్లి చేస్తే రూ.లక్ష 116 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సీసీ రహదారులు వేసి మౌలిక సదుపాయాలు పెంచడం జరుగుతుందన్నారు. పాలకులు ఎప్పుడైనా ఏది చేస్తామో అది మాత్రమే చెప్పాలి, చేసి చూపించాలి తప్ప ప్రజలను అబద్దాలు చేయలేని మాయమాటలు చెప్పవద్దని హితవు పలికారు. సోలీపూర్‌లో యాదవ కమ్యూనిటీ హాల్, ఆముదంబండ తండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్, గట్టుకాడిపల్లిలో గ్రామ పంచాయతీ భవనం, కమలొద్దీన్‌పూర్‌లో ఆరోగ్య ఉప కేంద్రం గౌడ శాలివాహన కమ్యూనిటీ హాల్స్ ఘణపురంలో ఆరె కటిక కమ్యూనిటీ హాల్, ఆరోగ్య ఉప కేంద్రం , సమీకృత మార్కెట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.


డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# నాణ్యమైన విద్యనందించేందుకు శిక్షణ..

**పాఠశాలలో వెలుగు అభ్యాస తనిఖీ చేసిన**
**రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కరుణ వాకాటి**
**విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాల పరిశీలన**

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 22 ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శి వాకా టిఅరుణ అన్నారు. మంగళవారం నారాయణ పేట జిల్లా ధన్వాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణపేటలోని మొదటి శిక్షణగా పేర్కొంటూ కమ్యూనిటి మొబైల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నారాయణపేటలో కృషి చేశారన్నారు. అంతకుముందు గద్వాలలో కూడా ఆయన విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రెండు రోజులపాటు ఇచ్చే ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కనీస సామర్థ్యాలతో ఉన్నతి కార్యక్రమం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం విద్యా బోధన గావించాలని అన్నారు. సబ్జెక్టు వైస్‌గా సిలబస్‌ను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన మాథ్స్, సైన్స్ పరికరాలను ప్రదర్శనలో ఉచగా వాటిని ఆమె పరిశీలించి అభినందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పదినెలల పాటు టీచర్లు టీం మెయింటెనెన్స్ చేయాలి, ప్రతినెల మానిటరింగ్ చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో అందరు హెచ్ఎంలకు శిక్షణ జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధా రెడ్డి, ఏఎస్‌పిడిజి రమేష్, ఆర్జెడి విజయలక్ష్మి, వెంకటనర్సమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్, హెచ్ఎంలు పాల్గొన్నారు.


మ్యాథ్స్, సైన్స్ పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న కరుణ వాకాటి

## పోచమ్మ తల్లీ దీవించమ్మా..

**- ఘనంగా పాతబజార్ పోచమ్మ బోనాలు**

**- వందలాదిగా తరలివచ్చి మొక్కుల చెల్లించుకున్న భక్తులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలోని పాతబజార్‌లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో బైలెల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించు కున్నారు. పోచమ్మ తల్లీ దీవంచమ్మా అంటూ వేడుకున్నారు. వర్షాలు బాగా కురువాలని, పంటలు బాగా పండాలని పూజలు జరిపారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, అంటు వ్యాధులు ప్రబల కుండా కాపాడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మిఠాయిలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాల వద్ద సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



**కావేరమ్మపేటలో..**

మున్సిపల్ పరిధిలోని కావేరమ్మపేటలోని మైసమ్మ, బాలాజీనగర్‌లోని కోట మైసమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ముస్తాబు చేసుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.





భక్తులతో కిటకిటలాడుతున్న పోచమ్మ ఆలయం

## పేటలో బిఆర్ఎస్‌దే విజయం:జడ్పిటిసి

**కోయిల్‌కొండ,ఆగస్టు 22 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్. రాజేందర్‌రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కెసిఆర్ ప్రకటించడంతో సోమవారం మండలంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకుని టపాసులు పేల్చి ఘనగా సంబరాలు జరుపుకున్నారు. సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి నారాయణపేట ఎమ్మెల్యేగా ఎస్. రాజేందర్‌రెడ్డిని గెలిపించుకోవడం ఖాయమన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన ఘనత ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీంరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా రైతు కమటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వకర్త మల్లయ్య యాదవ్, వింజమూరు సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు బుల్లెట్ శ్యాంసుందర్, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ పేట నియోజకవర్గ అధ్యక్షుడిగా హరీశ్వర్‌రెడ్డి

**కోయిల్‌కొండ,ఆగస్టు 22 ప్రభాతవార్త:**నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా మండలంలోని చంద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన హరీశ్వర్‌రెడ్డిని నియమిస్తూ నియామకపు పత్రాన్ని రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ అందించారు. ఈసందర్భంగా నూతనంగా ఎంపికైన నారాయణపేట నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, పేట నియోజకవర్గ ఇంఛార్జి శివకుమార్‌రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా జానపద కళాకారుల దినోత్సవం వేడుకలు

**అయిజ,ఆగస్టు 22 ప్రభాతవార్త :** ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని రాయచూర్ చౌరస్తాలోని కళాకారుల కార్యాలయంలో మంగళవారం జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాదాచారి, సంకాపురం తిమ్మప్పల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జానపద కళాకారుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ జానపద కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని తెలపారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు రమణాచారి ఆదేశాల మేరకు ప్రతిఒక్క కళాకారుడు ఉచిత భీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు తెల్లరేషన్ కార్డు, ఆధార్, పాన్ కార్లును జత చేయాల్సి ఉంటుందని చెప్పారు. కావున ప్రతి కళాకారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కళాకారులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్ ఆచారి, సంకాపుర తిమ్మప్ప, జిల్లా సంయుక్త కార్యదర్శి పర్దీపురం ఆంజనేయులు, మండల అధ్యక్షులు గోవింద్‌గౌడ్, కళాకారులు నర్సింహాచారి, బీచుపల్లి, బజారి, వసురప్ప, వెంకట్రాములు, అంజి, సీతారాములు, భీమన్న, అశోక్‌గౌడ్, నారాయణగౌడ్, రాజు, ఈరన్న, నర్సింలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో మిన్నంటిన సంబురాలు..

**ఆలకు మూడోసారి టికెట్ ఇచ్చినందున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు**

**భూత్పూర్,ఆగస్టు 22 ప్రభాతవార్త :** దేవరకద్ర అసెంబ్లీ స్థానానికి అధికార పార్టీ బిఆర్ఎస్ అధినేత, సీఎం కెసిఆర్ మూడోసారి కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కేటాయించడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. నియోజకవర్గంలోని దేవరకద్రతో పాటు భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల,కొత్తకోట,మదనాపురం, సిసికుంట, కౌకుంట్ల, దేవరకద్రలలో నాయకులు, కార్యకర్తలు సోమవారం మధ్యాహ్నం సిఎం కెసిఆర్ ఆలకు టికెట్ కేటాయించింది మొదలు నేటి వరకు కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. భూత్పూర్ మండల ఎమ్మెల్యే ఆల స్వగ్రామమైన అన్నాసాగర్‌లో గ్రామస్తులతో పాటు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచి పెట్టుకుంటూ తమ ఆనందాల్ని వ్యక్తం చేస్తున్నారు.భూత్పూర్‌చౌరస్తా జాతీయరహదారి కూడలిలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్‌తో పాటు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణగౌడ్, టి. మురళీధర్‌గౌడ్,తూముశ్రీనివాస్‌రెడ్డి,మూసబాలస్వామి,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, మేకల సత్యనారాయణ, రాము రాథోడ్ ఇతర నాయకులు సంబరాల్లో పాల్గొన్నారు.







# వాసవిమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

**- ఘనంగా సుబ్రపాత సేవ - విద్యుత్ బల్బులతో దేవస్థానం అలంకరణ**

**దేవరకద్ర,ఆగస్టు22 ప్రభాతవార్త:**దేవరకద్రలో కొలువుదీరిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ భ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగా వైభవంగా ప్రారంభయ్యాయి.ప్రతిఏడాది అమ్మవారి భ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి భ్రహ్మోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ నెల 24న ఈ భ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**ఘనంగా సుబ్రపాత సేవ..**

ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటిరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిదిలో భహ్మాముహుర్తంలో అమ్మవారి భ్రహ్మశ్రీ ఆలయ ప్రధాన అర్చకులు తరిమల హరిశంకరశర్మ ఆధ్వర్యంలో సుబ్రపాత సేవపూజా కార్యక్రమంతో భ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.అలాగే గణపతి పూజా ధ్వజారోహణం,పుణ్యాహవచనం,నవగ్రహ మంటపారాధన,ప్రధాన దేవతఅవహవనం, మహామంగళహారతి,తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి మూల విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు.దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్‌బల్బులతో ముస్తాబు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,చంద్రయ్యశెట్టి,సాయిబాబజిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్,కిశోర్‌లతో పాటు మహిళలు,స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ధ్వజారోహణం పూజ నిర్వహిస్తున్న భక్తులు



అమ్మవారికి హారతి ఇస్తున్న మహిళలు



అలంకరణలో వాసవిమాత అమ్మవారు

**నేడు ఉపదేవతా మూర్తులకు అభిషేకం**

ఉత్సవాల చివరిరోజు భుధవారం ఆలయంలో ఉండే ఉపదేవతా మూర్తులకు అభిషేకం,నిత్యార్చన,అష్తోత్తర కలశారాధన,అష్తోత్తర ఘటాభిషేకం,పంచామృతాభిషేకం,పంచాభిషేకంతో మహామంగళహారతి తదితర పూజలను నిర్వహిస్తారు.

అలాగే విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు.కావున అమ్మవారి ఈ భ్రహోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం ఛైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లు కోరారు.

# హ్యాట్రిక్ సాధించే దిశలో ముందుకెళ్తున్న ప్రభుత్వ విప్..

**ఉప్పునుంతలలో మిన్నంటిన సంబరాలు.. మీ సహకారాన్ని అందించండి, ఆదరించండి..**

**ఉప్పునుంతల,ఆగస్టు 22 ప్రభాతవార్త :** అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడోసారి టికెట్ సాధించి హ్యాట్రిక్ సాధించేందుకు మీరంతా సహకారాన్ని అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ మంగళవారం మూడోసారి బిఆర్ఎస్ టికెట్ సాధించి మొదటిసారి మండల కేంద్రమైన ఉప్పునుంతలకు రావడంతో డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావుల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. పోచమ్మ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీతో వచ్చి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అందరి తోడ్పాటుతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడడం జరిగిందని, మరోసారి అచ్చంపేట అసెంబ్లీ పోటీ పరీక్షలకు తలపడి నా అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోవాలన్నారు. అందరి సహకారంతో ఇప్పటివంకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టడం జరిగిందని, హ్యాట్రిక్ సాధించేందుకు మీ అందరి ఆశీర్వాదంతో ముందుకెళ్తానని పార్టీ నాయకులను, కార్యకర్తలు ప్రజలను ఆయన కోరారు. ఈ ర్యాలీలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, సూర్యతండా సర్పంచ్ బాలునాయక్, కొరటికల్లు, పిరట్వాన్‌పల్లి సర్పంచ్‌లు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి (గోపిరెడ్డి శోభన్‌రెడ్డి) తాడూరు శివుడు, ఉప్పునుంతల బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మెడమోని శ్రీనివాసులు, తాడూరు కృష్ణయ్య, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, మర్రిపల్లి కొమ్ము ప్రభాకర్, లక్ష్మపూర్ గ్రామానికి చెందిన శశిధర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, పానుగంటి కర్ణాకర్, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో జరిగిన ర్యాలీలో అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్, గువ్వల బాలరాజు

## హ్యాట్రిక్ సాధిస్తాం:ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే

**వెల్దండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:**రాష్ట్రంలో 3వ సారి బీఆర్ఎస్ పార్టీ అధికారం కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధిస్తామని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్‌లు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పగ్గాలు చేపట్టిన తర్వాత తెలంగాణ రూపురేఖలు మారాయని, ప్రజలందరు బీఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని, గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మెనిపెస్టోలో ప్రకటించని పథకాలను కూడా అమలు చేసి సబ్బండ వర్గాల ప్రజలకు అందించారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్ల ద్వారా సస్యశ్యామలమవుతుందన్నారు. కనివిని ఎరుగుని విద్య, వైద్యం, ఉపాధి రంగాలతో పాటు రైతన్నకు పెద్దపీ ట వేసి అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రజలకు చేరువైందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచి మూడవ సారి అధికారం చేపడుతామన్నారు. అచ్చంపేట ప్రాంతం నుంచి సీటు కేటాయించినందుకు ప్రజలందరి తరుపు నుంచి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్యయాదవ్, అలీ, గున్నెళ్ల శ్రీను, కాడూరాం, శ్రీను, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును సన్మానిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హ్యాట్రిక్ ఖాయం..

**మాచారం డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జడ్చర్ల అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ అధినేత జడ్చర్ల అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు చేయడం సంతోషంగా ఉందని మాచారం డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం పక్కా జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ యేడాది లక్ష మెజార్టీకి చేరువగా నాయకులు, కార్యకర్తలందరం కలిసి కృషి చేస్తామన్నారు. గత తొమ్మిదేండ్లలో జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు గెలిపిస్తామరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం..



**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఆగస్టు22,ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రెండు రోజుల కిందట అనారోగ్యంతో మొండి సాయిలు (70) మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతి తెలిపి, రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి పుష్పలత నర్సింహులు, వార్డు అధ్యక్షుడు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణలో మహిళలను బందీ చేసిన బిఆర్ఎస్ పార్టీ..

**బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్రం..**

**బిసి మహిళలు ఎమ్మెల్యే సీటుకు అనర్హుల? బిఆర్ఎస్ పార్టీ కుట్ర**

**బిసి ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజు ప్రజాపతి**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మరికల్ మండల కేంద్రంలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిసి ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు రాజు ప్రజాపతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికలలో అసెంబ్లీ సీట్లను బిసి మహిళలకు కేటాయించకపోవడం మహిళల పట్ల ఆ పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ సీట్లు కేటాయించాల్సిన బిఆర్ఎస్ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగేటట్లు సీట్లు కేటాయించడం వెలమ రాజకీయ పరిపాలనకు నిదర్శనం దీనికి వ్యతిరేకంగా మహిళా మండలి సభ్యులు చైతన్యవంతమైన మహిళాలోకం కోసం ఉద్యమించాలని కోరుతున్నామని అన్నారు. జనాభాలో 62 శాతం ఉన్న బిసిలకు 22 సీట్లు కేటాయించడం ఐదుశాతం ఉన్న రెడ్డిలకు 40 సీట్లు కేటాయించడం, 0.5శాతం ఉన్నవెలమలకు 12 సీట్లు కేటాయించడం, మొత్తానికి తెలంగాణలోని బిసిలను, బిసి మహిళలను బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేస్తుంది. దీనికి మహిళలు బుద్ది చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్, బిసి నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, తిరుపతయ్యగౌడ్, వెంకటన్న, వీరేష్, రవికుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజు ప్రజాపతి

## ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇసుక అందజేత...

**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన నారమళ్ల పద్మమ్మకు ఉండటానికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉప్పల వెంకటేష్ స్పందించి పద్మమ్మ ఇంటి నిర్మాణానికి ముందుకొచ్చారు.మంగళవారం ఉప్పలట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్ ఆధ్వర్యంలో సిమెంట్,ఇసుకను పద్మమ్మకుటుంబానికి అందించారు.ఇంటి నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## స్టేషన్ రైటర్లకు, ఆపరేటర్స్‌కి అవగాహన: డిసిఆర్బీ ఎస్సై సునిత

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 22 ప్రభాతవార్త :** మంగళవారం ఉదయం డిసిఆర్బీ ఎస్సై సునిత జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల టెక్‌టీమ్ ఆపరేటర్లకు ఎస్పీ కార్యాలయంలోనే ఈ లెర్నింగ్ సెంటర్‌లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్‌శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేటట్లుగా వాడటంలో అనుసంధానకర్తగా ఉండాలని అంతేకాకుండా వివిధ స్థాయిలలో సాంకేతక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్‌కు చెందిన నేర సమాచారాన్ని సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సాంకేతికపరంగా నూతన విషయాలు తెలుసుకుని ప్రభావవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నూతన సాంకేతిక విషయాలపై శిక్షణ ద్వారా ఎప్పటికపునపడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ముఖ్య విషయాలను చేపట్టే కార్యక్రమాలు ఎప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్‌హెచ్‌ఓ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్లలోని టెక్ టీం ఆపరేటర్లు, స్టేషన్ రైటర్స్, ఐటి కోర్‌టీమ్ శ్రీనివాసులు, ఎండి సాబేర్‌లు పాల్గొన్నారు.



స్టేషన్ రైటర్లకు, ఆపరేటర్స్‌కి అవగాహన కల్పించిన డిసిఆర్బీ ఎస్సై సునిత

## వైద్య విద్యార్థికి సింధూరకు ఆర్థికసాయం



**వెల్దండ,ఆగస్టు 22 ప్రభాతవార్త:**వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన ఎంబీబీ ఎస్ విద్యార్థిని సింధూజ ద్వితీ య సంవత్సరం చదువుతున్నది. హామీల్లో భాగంగా మొదటి సారి ఆర్థిక సహాయంతో పాటు ద్వితీయ సంవత్సరం చదువులకు గాను రూ.10వేల ఆర్థిక సహాయాన్ని విద్యా ర్థిని తండ్రికి సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్ బీఆ ర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్, జంగయ్య,కుమార్‌నాయక్,అలీ,రాజుయాదవ్,నారాయణనాయక్, రమేష్ యాదవ్, మల్లేష్‌యాద్, రాంకోటి, కొండల్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం...

**వెల్దండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:**ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను మరోసారి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడం పట్ల చెర్కూర్ గ్రామ ఉప సర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని జైపాల్‌యాదవ్ నివాసంలో ఎమ్మెల్యేను ఉప సర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా ముదిరాజ్ మాట్లాడుతూ నిర్వహించే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలిపించుకొని కల్వకుర్తి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో భీమయ్యగౌడ్, సత్యం, ఎండీ.అలియొద్దిన్, జంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

- ఇంగ్లీష్‌పై విద్యార్థులు పట్టు సాధించే విధంగా బోధన చేయాలి
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- సోలీపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ఖిల్లాఘణపురం, ఆగస్టు22, ప్రభాతవార్త:** ఘణపురం మండలంలోని జడ్పీ హెచ్‌ఎస్ సోలీపూర్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల్లోకి ప్రవేశించి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆరో తరగతి, పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో వారితో వివిధ అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాష మీద ఉన్న పట్టును ప్రతి విద్యార్థిని చదివించి మరి తెలుసుకున్నారు. విద్యార్థులంతా ఇంగ్లీష్ భాష పరిజ్ఞానంలో బాగా ముందుండాలని ఆయన సూచించారు. బాగా చదివిన విద్యార్థులను ఆయన ఎంతో ప్రోత్సాహం కల్పించారు. ఇంకా బాగాచదువుకుని 100 శాతం ఫలితాలు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని ఈ రోజు పెడుతున్న కూరలు, బియ్యం అన్ని చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు తాజా కూరగాయలతో పరిశుభ్ర వాతావరణంలో వండి విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచింగ్ డైరీని నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ముందుండేలా కృషి చేయాలని ఆదేశించారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధనా ప్రక్రియలు అమలు పరచాలని ఆదేశించారు. గణితం ఆంగ్ల భాషలలో విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా ప్రక్రియలు కొనసాగించాలన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలోని మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


ఉపాధ్యాయులతో సమావేశమైన జిల్లా కలెక్టర్


కూరగాయలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

◆ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అండగా నిలిచారు. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రామగిరి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు మంగళవారం మృతుడు కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే తరుపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి పార్టీ పరంగా అండగాఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు బన్నె శ్రీధర్, అంజయ్యగౌడ్, పరుశరాములు, డాక్టర్ శ్రీను తదితరులు ఉన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా.. ప్రమాదకరంగా ఉన్న చెట్ల తొలగింపు


చెట్లను తొలగిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎల్లికల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపుల వద్ద ఇరువైపుల ఏపుగా ప్రమాదకరంగా ఉన్న చెట్లను మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, కౌన్సిలర్ రవీందర్‌లు కలిసిజేసీబీ సహాయంతో మంగళవారం తొలగించారు. గ్రామానికి ప్రయాణీకులు వెళ్లే సమయంలో చెట్లు ఏపుగా ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని చెట్లను తొలగించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్ తెలిపారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- వచ్చే నెలలో ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి : ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ

**వనపర్తి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, వచ్చే నెలలో ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కొమ్ము చెన్న కేశవులు మహాజన్ ఆధ్వర్యంలో గ్రామ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ పార్టీలన్ని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉపయోగించుకుని మాదిగల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయే తప్ప పార్లమెంట్‌లో బిల్లు పెట్టి సమస్య పరిష్కారం చేయడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చేంత వరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి తీరా అధికారంలోకి రాగానే వర్గీకరణను విస్మరిస్తున్నారని అన్నారు. ఇక కపట రాజకీయాలు మాదిగల ముందు చెల్లవు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అన్ని పార్టీలను మాదిగ జాతి నమ్మిందని కానీ ఏ పార్టీ నిజాయితీగా మాదిగలకు న్యాయం చేయలేక పోయిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించిన పార్టీని మాదిగలు గుండెల్లో పెట్టుకుంటారని, ఎస్సీలను విస్మరించి మోసం చేస్తే రాజకీయంగా పాతరేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మాదిగలు ఎదగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్షలాది మందితో హైదరబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు జిల్లా నలుమూలల నుండి మాదిగలు పెద్ద ఎత్తున ఇంటిల్లిపాది తరలిరావాలని మహోత్తరమైన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధంగట్టయ్య మాదిగ, కేశవులు మాదిగ, చంద్రకాంత్ మాదిగ, ప్రభాకర్‌మాదిగ, బాలయ్య మాదిగ, కొమ్ము రాములు మాదిగ, ఆంజనేయులు మాదిగ, కొమ్ముఅంజి మాదిగ, కుమార్ మాదిగ, వెంకటేష్ మాదిగ, రత్నయ్య మాదిగ, రాజేష్ మాదిగ, రాజు వర్మ మాదిగ, శివ మాదిగ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ

# భక్తి శ్రద్ధలతో మహాబోగ్ బండార్


పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఆగస్టు22 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండాలో వెలిసిన బాలాజీ స్వామి సంతు సద్గురు సేవాలాల్ మహారాజ్ శ్రావణమాస మహాబోగ్‌బండార్ పూజలను భక్తి శ్రద్ధలతో గిరిజనులు నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, సామాజిక సేవకులు పాపిశెట్టి రాములుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తోందని, ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్యానాయక్, పీఠాధిపతి హాతీరామ్ మహారాజ్, నాయకులు వెంకటయ్యగౌడ్, లక్పతీనాయక్, తరుణ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కుర్మలను అసెంబ్లీ గేటుకు దూరం చేసిన బీఆర్ఎస్ పార్టీ

-కైవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు చంద్రమౌళి కుర్మ


కైవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు చంద్రమౌళి కుర్మ

**వంగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్ 14 శాతం మంది ఉన్న కుర్మలకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని, ఆ పార్టీ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కుర్మలను గొర్రెలకే పరిమితం చేసి అసెంబ్లీ గేటుకు దూరం చేసిన బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గద్దె దింపడానికి కుర్మ యువత ముందుకు రావాలని కైవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొత్తూరుచంద్రమౌళి కుర్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలో చించి కుర్మలకు టికెట్ కేటాయించి గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీకి కుర్మలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 14 శాతం ఉన్న కుర్మలకు బలమైన అభ్యర్థులకు టికెట్లఉ కేటాయించి అసెంబ్లీకి పంపించాలని లేనిచో బీఆర్ఎస్ పార్టీకి తీవ్రమైన దెబ్బకొట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ప్రతి పార్టీలో కుర్మలకు అవకాశం కల్పించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని, లేని చో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెబుతామన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బారాస జిల్లా అధికార ప్రతినిధి, మార్కెట్ చైర్మన్


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్, ఆగస్టు22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే అభివృద్ధిలో వనపర్తి ముందంజలో ఉందని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడవ సారి టికెట్ ఖరారు చేసిన సందర్భంగా భా.రా.స అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ , మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మంత్రిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి శ్రీధర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న నిరంజన్‌రెడ్డికి మరొక సారిఅవకాశం కల్పించడం వనపర్తి ప్రాంత ప్రజల అదృష్టంగా భావించవచ్చని వచ్చే ఎన్నికలలో నిరంజన్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలిచి రానున్న ఐదు సంవత్సరాలలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి వరుసలో నిలబెడతారని వనపర్తి జిల్లాను రాష్ట్రంలో ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుటకు మంత్రి కృతనిశ్చేతులుగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఉన్నత విద్యలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ బీఎస్సీ కళాశాల, ఫిషరీస్ కళాశాల, పీజీ కోర్సులు అనేక గురుకుల పాఠశాలలు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో కాలేజీలు ప్రారంభించిన ఘనత నిరంజన్‌రెడ్డి దేనని, అంతేకాక వ్యవసాయ రంగంలో ఉపాధి రంగంలో ఎనలేని అభివృద్ధిని సాధించినఘనత నిరంజన్‌రెడ్డిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టుయాదవ్, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఎల్‌ఐసీ కృష్ణ, రహీం, పరంజ్యోతి, పురుషోత్తం రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎత్తంరవి, జోహెబ్, మెద శ్రీనివాస్ గౌడ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి

- కర్ణాటక, బేలూరు బీజేపీ ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్

**వనపర్తి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలని, జీవన విధానంలో ఎంతో మార్పు జరుగుతుందని కర్ణాటక ,బేలూరు బీజేపీ ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పానుగల్ రోడ్డులో బీజేపీ నాయకులు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కర్ణాటక, బేలూరు బీజేపీ ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్ కర్ణాటక , బేలూరు బీజేపీ ఎమ్మెల్యేహెచ్‌కె సురేష్ మాట్లాడుతూ..భారత ప్రధాని స్వచ్ఛ భారత్ పేరుపై అనేక కార్యక్రమాలు తీసుకొని ప్రపంచ దేశాల ముందు గొప్ప స్వచ్ఛ భారత్‌గా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నారాయణ, అసెంబ్లీ కన్వీనర్‌శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, బీజేపీ నాయకులులక్ష్మి నారాయణ, మధు, కర్ణాటక బీజేపీ నాయకులు హేమంత్, నాగర్‌కర్నూల్ హేమంత్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

# ప్రజలను మభ్య పెట్టేందుకే ఎన్నికల ముందు పథకాలు

- బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

**వనపర్తిటౌన్, ఆగస్టు22, ప్రభాతవార్త:** ప్రజలను మభ్యపెట్టేందుకే ఎన్నికల సమయంలో బీసీబంధు, గృహలక్ష్మి , చేతి వృత్తుల వారికి లక్ష రూపాయలు ఇస్తామని అప్లయ్ చేయించడం జరిగిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము విమర్శించారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ... ప్రజలు రాబోయే కాలంలో తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ ముఖ్య అతిథిగా కర్ణాటక బేలూరు ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్ పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం చేయాల్సిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వనపర్తి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు సీతారాములు, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యుడు వెంకటరెడ్డి, బి.కృష్ణ, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బండారు కుమారస్వామి, వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, ఆగస్టు22 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన గోరెట్ల సైదులు మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్దగోని రమేష్‌గౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, కేశమోని జంగయ్య, వెంకటయ్య, నర్సింహ్మా, పెద్దయ్య, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన తిరుమలగిరి నాయకులు


బిఆర్ఎస్ పార్టీలో చేరిన తిరుమలగిరి నాయకులు

**బాలానగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** బాలానగర్ మండలం ఉమ్మడి తిరుమలగిరి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బాబునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంజీనాయక్, శివనాయక్ తదితర నాయకులు, యువకులు ఆ గ్రామ ఎంపిటిసి వెంకట్‌నాయక్, సీనియర్ నాయకులు జగన్‌నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం ఈ మేరకు కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి వెంకట్‌రామ్‌నాయక్, జగన్‌నాయక్, రాంజ్యానాయక్, రవినాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తుది నివేదికపై సూచనలు

తహసీల్దార్‌లతో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సమావేశం

**మక్తల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని తుది ఓటర్ల లిస్టు 18 అంశాల్లో సవరణలపై మక్తల్ నియోజకవర్గంలోని పది మండలాల తహసిల్దార్‌లతో మంగళవారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో (ఆర్ఓ) ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ సమావేశం నిర్వహించారు. ఓటర్ల లిస్టును మార్పులు, చేర్పుల తుది నిర్ధారణ సరిచేయాలని తగిన సూచనలను ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకుగాను ఎన్నికలఓటరు లిస్టును సరి చేసుకోవడానికి చివరి అవకాశంతో చివరిసారిగా సవరణ 18 అంశాలు నిర్ధారణ చేసేందుకు గాను ఇది చివరి అవకాశమని అందుకు ప్రతి తహసిల్దార్ ఓటరు లిస్టును సిద్ధం చేయాలని దీని తర్వాత ఓటరు లిస్టు ప్రింట్ కావడం జరుగుతుందని ఆ తర్వాత సవరణ చేయడానికి రాదని ఓటరు లిస్టు సవరణకు ప్రతి తహసిల్దార్ శ్రద్ధ వహించి తుది నివేదిక ఇవ్వాలని తహసిల్దార్‌కు అధికారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్, తహసిల్దార్‌లతో నిర్వహించిన సమావేశంలో తెలిపారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

# బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**ధరూర్, ఆగస్టు22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని నర్సందొడ్డి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, కొంతమంది కలిసి ఆ పార్టీని వీడి తెలంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచుటకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, సమక్షంలో భీంరెడ్డి, నరసింహ, గోపాల్, ఆంజనేయులు, జయన్న, వెంకటన్నతో పాటు మరికొంతమంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్‌కుమార్, సర్పంచ్ విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

- కర్ణాటక శివమొగ్గ ఎమ్మెల్సీ అరుణ్

**ధరూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ధరూర్ మండల అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో విధాన్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక శివమొగ్గ ఎమ్మెల్యే అరుణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మోడీ పథకాలను బూత్ స్థాయిలో ప్రజలకు తీసుకుపోయేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, అదేవిధంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, రైతులకు ఎరువులపై రాయితీ, కిసాన్ సమ్మాన్ నిధి, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందించిన నిధుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డంకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్‌సంజయ్ భరద్వాజ, సీనియర్ నాయకులు రామచంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టన్న, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా బోనాల పండగ

**మూసాపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపేట, అచ్చాయిపల్లి, చక్రాపూర్ గ్రామాల్లో మంగళవారం పోచమ్మ అమ్మవారి బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బోనాల పండగను పురస్కరించుకుని మహిళలు అమ్మవారికి ఎంతో ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా గ్రామంలో ఉన్న అందరు బోనాల పండగ కార్యక్రమంలో పాల్గొని అంగరంగ వైభవంగా బోనాల పండగ నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు శైలజ ప్రకాష్‌రెడ్డి, బోయినిచంద్రశేఖర్, వనంశ్రీనివాసులు, ఎంపిటిసిలు నక్క ఆంజనేయులు, పల్లవి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా బంజారా సేవ జిల్లా అధ్యక్షుడిగా సేవ్యనాయక్



**బాలానగర్, ఆగస్టు22 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బంజారా సేవ జిల్లా అధ్యక్షుడిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్.సేవ్యా నాయక్ ఎంపికైనట్లు మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. బాలానగర్ మండలవాయిల్‌కుంటతండాకు చెందినసేవ్య నాయక్‌కు జిల్లాస్థాయి పదవి కట్టబెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనపై నమ్మకముంచి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జిల్లా అధ్యక్షుడిగానియమించడం పట్లరాష్ట్రఅధ్యక్షులురాజునాయక్, రాష్ట్ర కార్యవర్గానికిఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ అని పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు ప్రతి ఒక్కరు చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన హరిజన్ ఆటో నరసింహ హార్ట్ సర్జరీకి రూ.10వేలు, ఎర్రకొండన్న మూత్రనాళాలకు సంబంధించిన సర్జరీ చేయించుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితి గురించి పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి ఎంపీపీ మేఘారెడ్డి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఐసత్యారెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లగా ఆటో నరసింహకు 10వేల రూపాయలు ఎర్రకొండన్నకు ఆర్థిక సహాయంపెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి ద్వారా అందించారు. సహాయం అందించిన తూడి మేఘారెడ్డికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వార్డు నంబర్ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## రైతులు పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**అమరచింత, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రైతులు సాగు చేసుకుంటున్న పంటలను వ్యవసాయ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రైతులను కోరారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని మిట్ట నందిమల్ల గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న పంటలను పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పంటలపై వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు చేశారు. రైతులు సాగు చేస్తున్న పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం వల్ల రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు సమయంలో రైతులకు ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వారెడ్డి, మండల వ్యవసాయ ఏఈవో మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ఘన సన్మానం

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్రిస్టియన్స్ పాస్టర్స్ సంఘ కాపరి సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరయ్యారు.



క్రైస్తవ సంఘంకాపరులు, సంఘ పెద్దలు ఎమ్మెల్యేకు శాలువాకప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనం గా సత్కరించారు. పాస్టర్స్, సంఘ కాపర్లు, పెద్దలు ఎమ్మెల్యేకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత పాలకులు క్రైస్తవ సోదరులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారు. వారి పరిస్థితి వారి దీన పరిస్థితిని ఏ మాత్రం కూడావారు గ్రహించలేకపోయారు. వారు ఎదుర్కొంటున్న బాధలను కష్టాలను ఎలాంటి పరిష్కరించలేకపోయారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ అన్ని మతాలను అన్ని కులాలను గౌరవిస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. క్రైస్తవ సోదరులకు కూడా ప్రాధాన్యత కల్పిస్తూ క్రిస్మస్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. క్రైస్తవ సోదరులు పేదవారికి ప్రతి క్రిస్మస్ పండగకు క్రిస్మస్ కానుకగా బట్టలను పంపిణీ చేయడం జరుగుతుంది. విందును కూడా ఏర్పా టు చేయడం జరుగుతుంది. అదేవిధంగా వారికి కూడా గౌరవం కల్పించాలి, వారు కూడా ఆర్థికంగా ఎదగాలని దళితుల అభ్యున్నతి కోసం ఆర్థికంగా ఎదగాలని దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి పది లక్షల రూపాయలు ఎలాంటి మధ్యవర్తి లేకుండా వారు ఆర్థికంగా ఎదగాలని నలువురికి ఉపాధి కల్పించే విధంగా వారు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని దళిత బంధును ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలో గ్రామాలలో చర్చిల దగ్గర పేద, మధ్య తరగతి వారు వివాహ వేడుకలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాల్ 20లక్షలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 50 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిలా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట రాములు, కోడిగుడ్ల సలాం, పాస్టర్లు, సంఘ కాపరులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆల



**భూత్పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి తనపై నమ్మక ముంచి మూడోసారి టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతా భావంతో సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.

## విద్యార్థులకు బయోస్టేడ్ ప్రోత్సాహకాలు



**భూత్పూర్, ఆగస్టు22 ప్రభాతవార్త:** బయోస్టెడ్ కంపెనీ ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే పది మంది మెరిట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2500ల చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. మంగళవారం భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివే పదిమంది విద్యార్థులకు ప్రోత్సాహకం అందించారు. అనంతరం వందమంది రైతులను మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, హర్షవర్ధన్, ఏఓ మురళీధర్‌తో పాటు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గోకులే దాసలే, జనరల్ మేనేజర్‌నవీన్ ముద్రభట్, రీజినల్ మేనేజర్ రంజిత్‌కుమార్, టీఎం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాలు అయ్యారు



**ఉట్కూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దపోర్ల గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ మహేశ్వరి డెలివరీ కోసం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు బి పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు. విషయం తెలుసుకున్న శక్తి ఫౌండేషన్ జిల్లాఅధ్యక్షులులక్ష్మీపల్లి గ్రామానికి చెంది నఓంప్రకాష్ స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.

# చదువు వల్ల బాధ్యత పెరుగుతుంది

- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ఉపాధ్యాయులు సక్రమంగా విధి నిర్వహణ చేయాలి
- పాఠశాలలను దేవాలయాలుగా భావించి అభివృద్ధి చేయాలి
- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కరుణ వాకాటి



మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కరుణ వాకాటి

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** చదువు వల్ల బాధ్యత పెరిగి సమాజంలో తనకంటూ ఒక విలువ వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకుని ముందుకు సాగాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం నారాయణపేటలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో పిల్లల కోసం కమ్యూనిటీ మూమెంట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు వల్ల బాధ్యత పెరుగుతుందన్నారు. పిల్లలు విద్యావంతులు కావాలని ప్రతి ఒక్కరు బడికి వెళ్లేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే నాణ్యమైన మధ్యాహ్న భోజనం రాగి జావా అందించబడుతుందని తెలిపారు. ప్రతి మూడవ శనివారంతల్లిదండ్రులతో విద్యార్థుల సమావేశాలు నిర్వహించాలన్నారు. సర్పంచ్‌లు, ఎస్ఎంసి సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పాఠశాల నిర్వహణపై విద్యాబోధనపై చర్చించుకోవాలన్నారు. పాఠశాలలను దేవాలయాలుగా భావించి సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాకు మంచి కలెక్టర్ వచ్చారు విద్యాశాఖను అభివృద్ధి చేయాలనే విధంగా తపన కలిగి ఉన్నందున ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన విద్య అందాలంటే ఉపాధ్యాయులు సక్రమంగా విధి నిర్వహణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సర్పంచ్‌లు సహకరిస్తున్నందు పాఠశాలలో అన్ని సదుపాయాలు, విద్యాబోధనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టీచర్స్, పేరెంట్స్ సమావేశాలు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 150 పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పాఠశాల విజయవంతంగా నడిచేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పాఠశాలలో చిన్నచిన్న సమస్యలు ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చని హెడ్మాస్టర్లకు కలెక్టర్ సూచించారు. ఎంపిపి మాట్లాడుతూ విద్యాపరంగా నారాయణపేట జిల్లా రాష్ట్రంలోనే ముందు ఉంచడానికి జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్న సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కరదీపికను విడుదల చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి, ఏఎస్‌పిడి రమేష్, ఆర్‌జెడి విజయలక్ష్మి, జెడి వెంకట నరసమ్మ, సువర్ణ వినాయక్, డీఈఓ రవిందర్, డిపిఓ మురళి, సీఈఓ జ్యోతి, విద్యాసాగర్, శ్రీనివాస్, పద్మనళిని, పిల్లల కోసం టీంఅభిజిత్, రూమిల్లా సాయిప్రమోద్, నారాయణపేట ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసి అంజలి రాములు, పిల్లల కోసం కమ్యూనిటీ మూమెంట్ ఎంఈఓలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి, ఎస్ఎంసి ఛైర్మన్, పంచాయతీ కార్యదర్శులు, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలనను సాగనంపుదాం!

**- కర్ణాటక రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్సీ హేమలత నాయక్**



మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్సీ హేమలత నాయక్

**అమరచింత, ఆగస్టు22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనను సాగనంపుదామని కర్ణాటక రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్సీ హేమలత నాయక్ ప్రజలను కోరారు. మంగళవారం అమరచింత పట్టణంలో బీసీ కాలనీ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎన్నికలలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు భూమి పంచకుండా దళితులను మోసం చేయడానికి దళితబంధు పేరుతో మరోసారి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దళితులు అప్రమత్తంగా ఉండాలని ఆమె వారిని కోరారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేస్తున్న ముఖ్యమంత్రిని ఎంఐఎం పార్టీ అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిలో ఎంఐఎం పార్టీ భాగస్వామ్యమని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలని ఆమె కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, కర్ణాటక రాష్ట్ర బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్రఅధికార ప్రతినిధిరాజు, బీజేపీ నాయకులు వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు నరాలనారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శి ఉట్కూర్ భాస్కర్, బీజేపీ మక్తల్‌నియోజకవర్గం కన్వీనర్ కర్నెస్వామి, బీజేపీ జిల్లా నాయకులు మరాఠి అశోక్ కుమార్, బీజేపీ అమరచింత పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బీజేపీ నాయకులుదుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి ధరఖాస్తు

**కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి ధరఖాస్తు చేసుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాబోయే 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమివ్వాలని గాంధీభవన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా ప్రయత్నం చేస్తున్నానని, అదే విధంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ మెంబర్‌గా అమెరికాలో డల్లాస్ మహానగరంలో తెలంగాణ వాసులతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంతే కాకుండా గత మూడు నెలల నుంచి కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా, పార్టీ బలోపతమే ధ్యేయంగా పార్టీ యొక్కసంక్షేమ పథకాలు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్‌తో పాటు పలు కార్యక్రమాలను గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో జెండావిష్కరణలు చేయిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పలువురిని వారిని పరామర్శిస్తూ ఆపద సమయాల్లో నిస్సహాయ స్థితిలో, అత్యవసర పరిస్థితుల్లో అనేక వేల మంది కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఆర్థికంగా సహకరిస్తూ వారికి భరోసానిస్తూపార్టీ బలోపేతంకోసం మరితంగా కష్టపడటానికి అందరిని ప్రోత్సహిస్తూ వారికి వెన్నుదన్నుగా ఉంటూ కార్య క్రమాలుముందుకు తీసుకెళ్తానని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమివ్వాలని ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఘన సన్మానం



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అడ్డాకుల, ఆగస్టు22, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నిక అభ్యర్థుల జాబితాలో దేవరకద్ర నియోకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అడ్డాకుల మండల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. నియోకవర్గ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తు అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతు ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధిస్తామని ఆకాంక్షిస్తు యువ నాయకులు పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోద జయన్న గౌడ్, బీఆర్ఎస్ పార్టీ టౌన్అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఏలుసరి బాలరాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ గోరి, అడ్డాకుల యూత్ అధ్యక్షులు మహేష్ యాదవ్, నాయకులు జాజుల రాజేశ్వర్ రెడ్డి, భీమ్‌రెడ్డి, రాజు నాయక్, కొండన్న, మేస్త్రీ దానియేలు, వెంకటేష్, కిన్నెర దానియేలు యువ నాయకులు భాస్కర్‌గౌడ్, ఖలీల్, శ్రీను, రవి, రమేష్, సుదర్శన్, శ్రీరాములు, సందీప్, వివిధ గ్రామాల యువకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సెకండ్ ఎఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న సెకండ్ ఎఎన్‌ఎంలు

**అలంపూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోపని చేస్తున్న సెకండ్ ఎఎన్‌ఎంలు, జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2008లో సెకండ్ ఎఎన్‌ఎంలుగా కాంట్రాక్టు పద్ధతిలో, రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ మొదటి మెరిట్ ఆధారంగా పని చేస్తున్నారని ఆయన అన్నారు. 16 ఏళ్లుగా విధులు నిర్వర్తించారు. సబ్ సెంటర్‌లో ప్రజలకు అన్ని రకాల వైద్యారోగ్య సేవలందించిన వీరిని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఆయనమాట్లాడుతూ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటారని ఎంతో ఆశతో ఎదురుచూసిని వీరిని విస్మరించడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంట్లను, లెక్చరర్లను విఆర్‌ఎలను, తదితర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లుగానే సెకండ్ ఎఎన్‌ఎంలను కూడా ప్రభుత్వము పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ కోర్కెలసాధన కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, రాష్ట్రవైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకోవడానికి బయలుదేరితే సెకండ్ ఎఎన్‌ఎంలను నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈనెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఎన్ని రకాల నిరసనలు తెలియజేసినా ప్రభుత్వం పట్టించుకోనందు వల్ల ఈనెల 16 నుంచి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళ్లవలసి వచ్చిందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న 5690 సెకండ్ ఎఎన్‌ఎంలను తక్షణమే వారిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు.

# భూత్పూర్ మున్సిపాలిటీలో యునాని వైద్యశిబిరం





**భూత్పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం భూత్పూర్ ప్రభుత్వ యునాని వైద్య విభాగం ఆధ్వర్యంలో యునాని వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగ, సిబ్బందికి యునాని వైద్యుడు డా. ఎండి జహీరొద్దిన్ వైద్య పరీక్షలు నిర్వహించి తగిన యునాని మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యునాని వైద్య నిపుణులు డా. ఎండి జహీరొద్దిన్, పిటిఎఫ్ సాబీర్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, స్వచ్ఛ సర్వేక్షన్ ఇంఛార్జి మేనేజర్ శివప్రసాద్, 9వ వార్డు ఆఫీసర్ బీసుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు నమోదు ఫారం 6,7,8 ఫామ్స్ పెండింగ్ ఉన్న వాటిని ఏ రోజుకారోజు పూర్తి చేయాలన్నారు. ఫారం 6 ద్వారా నమోదు చేసిన ఓటర్ల జాబితా ఏరోజుకారోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. బిఎల్‌ఓలు వారి వారి మండలాలలో తహసిల్దార్‌ల సహకారంతో ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, డబుల్ ఓటర్లను పరిశీలించి కొత్త ఓటర్లు మిస్ కాకుండా పూర్తి చేయాలన్నారు. చనిపోయిన వారు, షిఫ్ట్ అయిన వారిని చెక్ చేయాలన్నారు. ప్రతి బిఎల్‌ఓ పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. తహసిల్దార్లు, ఆపరేటర్లు డబుల్ ఉన్న ఓటర్లను చెక్‌చేసి ఫార్మ్ 6 ద్వారా నమోదు చేయాలని డూప్లికేట్ ఉన్న వాటిని లిస్టు తయారు యాలని, పోలింగ్ స్టేషన్‌కు 2కి.మీ. దూరంలో ఓటర్లకు సమీపంగా కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు తప్పని సరిగా ఉండాలని, ర్యాంపులు ఉండేల చూడాలని ఆదేశించారు. సమావేశంలోఅదనపు కలెక్టర్లు చీర్లశ్రీనివాస్, అపూర్వ చౌహాన్, తహసిల్దార్‌లు, బిఎల్‌ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాం నీటిలో పంది కళేబరం!

### కలుషితమవుతున్న మంచినీరు



**చిన్నచింతకుంట, ఆగస్టు22 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపలోని ఊక చెట్టు వాగులో చెక్ డ్యాం నిర్మాణం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరదనీరు భారీగా చేరుకోవడంతో చెక్ డ్యాం నీటితో నిండి ఉంది. గ్రామ సమీపంలో చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టడం వల్ల వాగు సమీపంలోనే పందులకు స్థావరాలను ఏర్పాటు చేసి పెంచుతున్నారు. వాగులోకి వెళ్లాలంటే పందుల నుంచి వచ్చే దుర్వాసన వస్తుందని ఆయా కాలనీ ప్రజలు బాధని వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం నీటితో చెత్తాచెదారంతో పాటు పందులు సంచారంతో మంచినీరు కలుషితమవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులోని నీటి బావుల ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ చెక్ డ్యామ్‌లో నీరు నిల్వవల్ల దుర్వాసన రావడంతో పాటు నీళ్ల రంగు మారుతున్నాయని, 1,2,3,45 తదితర వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఊటబావుల నుంచి వచ్చే మంచి నీటిని ప్రజలు త్రాగేందుకు జంకుతున్నారు. మంగళవారం వాగులోని చెక్‌డ్యాంలో పంది కళేబరం కనిపించడంతో కలుషితమైన నీటిని మేము ఎలా త్రాగుతామని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కలుషితమైన నీటితో త్రాగితే రోగాల బారిన పడాల్సిందేనని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ



మహిళలతో జడ్పీ ఛైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాను సారం మల్దకల్ మండల పరిధిలోని పాల్వాయి గ్రామంలో తిరగబడు తరిమి కొట్టు, కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్ పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామానికి వచ్చిన అతిథులకు పాల్వాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాల్చి మహిళలు హారతి పట్టి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో పురవీధులలో ఊరేగించారు. చర్చి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, మొదటి విడతలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడానికి కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగాఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఛైర్‌పర్సన్ సరితమ్మ అన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు, రేషన్‌కార్డు, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్యశ్రీ, గ్యాస్ రూ. 500లకే తదితర సంక్షేమ పథకాలు అందరికి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీకి మీ బహుజన బిడ్డను పంపాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు బండ్లచంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీసర్పంచ్ దసన్న, వార్డు మెంబర్లు అయ్యప్ప, రవి, మునిస్వామి, శ్రీనాథ్, ఉస్సేన్, రామచంద్ర, రాగన్న, పాల్వాయిగ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవం



**వనపర్తి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో మంగళవారం అంగరంగ వైభవంగా మహిళలు బోనాల ఉత్సవ పండుగను నిర్వహించారు. మహిళలు బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మహిళలు భారీ సంఖ్యలో బోనాలతో పోతు రాజుల విన్యాసాలు శివసత్తుల నడుమ జిల్లా కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు.